PANYAM CEMENT

SINCE 1955

14th November, 2023

To
The Secretary
BSE Limited
P J Towers, Dalal Street,
Mumbai – 400 001.

SCRIP CODE: 500322 **SCRIP NAME: PANCM**

Dear Sir/Madam,

Subject: Newspaper advertisement of un-audited financial results of the Company for quarter and half year ended 30th September, 2023.

With reference to the above mentioned subject and pursuant to Regulation 47 of Stock Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 as amended, please find enclosed the copies of the newspaper advertisements of un-audited financial results of the company for the quarter and half year ended 30th September, 2023 as published in newspapers Financial Express (English) and Andhraprabha (Telugu) dated 14th November, 2023.

This is for your information and records.

Thanking you.

Yours Sincerely

For **PANYAM CEMENTS & MINERAL INDUSTRIES LIMITED**

Gujja Sai Prashanth
Digitally signed by Gujja Sai Prashanth
Date: 2023.11.14 15:00:29 +05'30'

G SAI PRASHANTH
COMPANY SECRETARY & COMPLIANCE OFFICER

Encl: as mentioned above.

DRIVEN BY CEMENT, FINANCIAL SERVICES

Grasim Industries Q2 profit up 15%

RAJESH KURUP
Mumbai, November 13

GRASIM INDUSTRIES, AN Aditya Birla group company, has posted a 15.3% rise in net profit at ₹1,164 crore for the quarter ended September, driven by the performance of its cement and financial services subsidiaries. In comparison, the company had posted a net profit of ₹1,009 crore during the same period a year ago.

During the quarter under review, the company's revenue rose 10% to ₹30,221 crore, compared with ₹27,486 crore recorded during the same period a year ago, Grasim Industries said in a statement, adding the revenue increase was due to the performance of key subsidiaries - UltraTech Cement and Aditya Birla Capital (ABCL).

Its Ebitda rose 31.8% to ₹6,053 crore from ₹4,592 crore recorded during the same period a year ago.

In Q2, UltraTech Cement's sales volume rose 16% on a year-on-year basis to 26.69 million tonne per annum (MTPA), while consolidated net sales rose by 15% to ₹16,012 crore over the corresponding period of the previous year. The company had earlier announced an investment of ₹13,000 crore to hike capacity by another 21.9 MTPA through a mix of brownfield and greenfield projects.

Its financial services subsidiary ABCL's consolidated revenue rose 13% to ₹7,721 crore, while it posted a 44% rise in net profit at ₹705 crore. The momentum across businesses led to a 41% YoY and 8% sequential growth in the overall lending portfolio to ₹1,08,961 crore as of September 30, it added. However, on a standalone basis, Grasim Industries' net profit fell 24% to ₹795 crore, impacted by lower realisations in the caustic soda business, which was in line with a sharp decline in global prices. Its revenue fell 4% to ₹6,442 crore, while Ebitda declined 21% to ₹1,354 crore.

Grasim Industries' total capex outlay for the quarter was at ₹1,650 crore, of which ₹1,269 crore was for its paints business. The company's board on Monday approved an additional capex of ₹144 crore for different businesses, and another ₹138 crore for the current fiscal. The budgeted spend for FY24 stands revised at ₹5,929 crore, it added. Grasim Industries had spent ₹4,307 crore as capex in FY23.

The company's Viscose Staple Fibre (VSF) volumes grew by 24% YoY and over 12% QoQ to reach 210 kilo tonne (KT). The Viscose business reported revenue of ₹3,889 crore and EBITDA of ₹468 crore for the quarter, marking a sequential increase of 9% and 20%, respectively.

The chemicals business revenue stood at ₹1,988 crore, down 7% QoQ and 27% YoY, primarily due to lower caustic soda realisations.

REPORT CARD

Grasim Inds consolidated financials



FROM THE FRONT PAGE

Interim CEO may save $10-bn Zee-Sony deal

Valued at $10-billion, the merger, amongst the largest in the domestic media and entertainment industry, will see the coming together of over 70 TV channels, two video streaming services (Zee5 and SonyLiv) and two film studios (Zee Studios and Sony Pictures Films India), sector experts said.

Sony is pushing for its long-time India MD & CEO NP Singh to take over as the head of the merged entity. Well-regarded in the industry for his "clean" image, Singh has steered Sony as its India CEO for a decade and prefers keeping a low profile.

"It would be a tragedy if the merger process is called off due to the issue concerning leadership. As the competitive intensity in the industry has increased, it would be a lose-lose situation for both if issues are not sorted out quickly. Both parties therefore will have to find a way to make things work," says Shriram Subramanian, founder & MD of InGovern, a proxy advisory firm.

Last week, Goenka said in an earnings call that Zee understood the value of the merger and the opportunities it would unlock for shareholders. "We are in active engagement with Sony on various parts of the scheme to be finally implemented after getting all the approvals," he said. As per the scheme of arrangement, Zee will be delisted from the stock exchanges. The merged company will be relisted as Sony-Zee, wherein 100 shares of Zee will enable shareholders to get 85 shares of the merged entity.

Tata Steel to slash 800 jobs at its Dutch subsidiary

These steps are also in the interest of transforming into a cleaner, greener and more circular steel company, it said, adding substantial investments are also being made.

However, with the need remaining for technically trained personnel, such as in production, there will not be a complete hiring freeze.

For the quarter ended September, Tata Steel posted a surprising net loss of ₹6,196 crore on a consolidated basis, missing Street estimates, impacted by weak performance of its European operations.

In comparison, the steel major had posted a net profit of ₹1,514.42 crore in the comparable year-ago period. During the quarter under review, the Tata Group firm's consolidated revenue fell 7% to ₹55,682 crore from ₹59,878 crore recorded in the year-ago quarter. Its Ebitda also fell 29.6% to ₹4,268 crore from ₹6,060 crore.

Retail inflation in Oct falls to 4.87%

"Edible oils provided a major decline to the inflation number at 13.7%. If this component is excluded, CPI would be as high as 5.6%," he said.

The vegetables index in October rose 3.4% on month, as compared to a fall of 15.8% in September. This was due to a sharp rise in onion prices. The onion inflation came in at 35.88% in October as compared to 23.29% the previous month. As onion prices began rising from the third week of October, the full impact of the price rise will be reflected in the November CPI print.

In October, the RBI's Monetary Policy Committee had observed that the unprecedented food price shocks are impinging on the evolving trajectory of inflation and that recurring incidence of such overlapping shocks can impart generalisation and persistence.

'Fuel and light' remained deflationary for the second consecutive month in October at (-)0.39%. The deflationary print is largely due to the cut in LPG prices that took place at the end of August. Also, the ongoing war in Israel-Gaza has not yet led to a massive spike in global crude oil prices, which otherwise, would've raised the risk of hike in retail pump prices.

Rajani Sinha, chief economist, CareEdge said, "We expect CPI inflation to remain range-bound around 5.3-5.4% in the next two quarters. However, with risks tilted to the upside, the central bank (RBI) is expected to remain vigilant and maintain its hawkish policy tone in the upcoming policy meeting."

The RBI has projected CPI inflation to average 5.4% in FY24, with Q3 and Q4 at 5.6% and 5.2%, respectively.

Capacity hike rider likely for RINL bids

Vizag-based RINL incurred a loss of ₹3,049 crore in FY23 and its plant is running at around 5 MT as against its 7 MT capacity, the source said, adding that the cost of production of the plant is also not competitive. The company is now facing a severe working capital crunch.

In January 2022, Tata Group bought Odisha-based ailing NINL — jointly owned by four central PSUs and two Odisha government PSUs — for ₹12,100 crore. Besides reviving the plant and protecting jobs, the Tatas are expanding the capacity of the plant with fresh investments.

In line with the Centre's new Public Sector Enterprise (PSE) Policy, the Union Cabinet, in January 2021, had given in-principle approval for 100% disinvestment of the government's shareholding in RINL, along with the company's stake in its subsidiaries or joint ventures, through strategic disinvestment. RINL's disinvestment will take two to three years to fructify because the asset has to be structured first to bring out an expression of interest (EoI), another official said.

"Some conditions have to be kept for post-privatisation that the 7 MT plant has to expand further given the potential of 17 MT capacity... the justification of privatisation is to bring growth and investment," another official said. The cooperation of the state government in terms of various approvals is crucial for the transaction given that Visakhapatnam City was created because of the RINL steel plant. Investors also need the comfort of the state government to put their money.

TV ad rates up 15% as India looks to rewrite semi-final script

Quoting BARC data, Disney Star said the total watch time (consumption) on television for the live broadcast of the tournament had witnessed a 10% increase compared to the 2019 edition so far. The average time spent per viewer for the tournament had increased by 18% versus the 2019 edition.

"All India matches have registered peak live concurrency of more than 50 million viewers with the highest peak concurrency being 80 million viewers for the India vs New Zealand match (on October 22)," the broadcaster said.

BSNL follows govt norms for tenders: CMD

JATIN GROVER
New Delhi, November 13

AMID THE CONTROVERSY over BSNL awarding a ₹1,000 crore tender for supply of optical transport network (OTN) equipment to Nokia, BSNL CMD PK Purwar on Monday told *FE* that the company has strictly followed the government guidelines in reference to the Make in India procurement policy for the tender process.

"The company has not flouted any policy and is strictly in line with the Make in India vision," Purwar said, adding that the tender is yet to be given.

Purwar, however, refused to share more details on the tender as it is under consideration at present. Under the Make in India public procurement policy, the Department for Promotion of Industry and Internal Trade has notified that all PSUs as well as government departments must give certain preference to local companies in terms of procuring the supplies.

PK Purwar, BSNL CMD

Official sources said that when a tender has an order value of above ₹200 crore, DPIIT guidelines suggest that both Indian and Foreign companies products can be there.

However, with regard to the current BSNL tender, HFCL, which is a homegrown equipment supplier, is the lowest bidder and it will be fulfilling the order with Nokia India once awarded, a senior government official said on the condition of anonymity.

Lately, major telecom companies such as Reliance Jio and Airtel have been using equipments from equipment makers like Nokia for their network connectivity. With regard to the BSNL tender, Delhi-based Voice of Indian Communication Technology Enterprises (VoICE) consortium has also written to communications minister Ashwini Vaishnaw expressing concern over how local equipment suppliers are being ruled out in such tender processes.

Broadcasting Bill: TV-like norms may affect OTT growth

JATIN GROVER
New Delhi, November 13

THE GOVERNMENT'S MOVE to regulate OTT video streaming apps like Netflix, Disney+Hotstar, SonyLiv, etc., under the Broadcasting Services (Regulation) Bill, 2023, could affect content innovation and autonomy, derailing the growth path, experts said. Content on OTTs works on a "pull model", wherein consumers choose the content.

As such, any stringent programme and advertisement codes might lead to content censorship and affect the audience experience. Another area of concern experts cite is whether the government will bring in a pricing regime for OTT content, much like it has for television channels. The Bill also contains a provision for a Content Evaluation Committee (CEC), a self-certification body that will certify the content of broadcasters.

"While they have brought OTTs under regulation, they have not specified how a self-certification model will work and what role the government will play," an executive at a media and entertainment company said. He added that once the Bill becomes an Act, the Telecom Regulatory Authority of India (Trai) will be the regulator for these streaming platforms as well. As per the Bill, the government may prescribe the number of members in the CEC, the quorum required, and such other details to facilitate the formation of CEC and its smooth functioning. Besides, there will also be a government appointed body, the Broadcast Advisory Council, that will have five government members and five government-nominated independent people from media, entertainment, broadcasting, child rights, disability rights, etc., to advise the government on orders to be issued to the broadcaster or the broadcasting network operator.

"In light of increasing scrutiny of streaming platforms, powers assigned to the government, specifically with respect to the size, quorum, & operational details of the Content Evaluation Committee, raise censorship concerns," said policy advocacy group Internet Freedom Foundation (IFF) in a post on X (formerly Twitter). Currently, the OTT platforms are regulated by the IT Rules, 2021, with guidelines for self-regulation as well as code of ethics for digital content. Such platforms do not require any licence from the government, as they are classified as TV channels and have a different model.

AREAS OF CONCERN

- OTT content is driven by user demand and any censorship may affect the audience experience
- It's not clear if the govt will bring a pricing regime for OTT content, like it has for TV channels
- It's not clear how a self-certification model will work and what role the govt will play
- Experts stressed that for the sake of clarity, the code of ethics must avoid subjective terms like 'good taste' or 'decency' as they did in the IT Rules (which currently governs OTT platforms)

గృహనిర్మాణ శాఖలో 400 మందికి పదోన్నతులు

అమరావతి,ఆంధ్రప్రభ:గడిచిన నాలుగేళ్ళ కాలంలో ఏపీ హౌసింగ్ కార్పోరేషన్‌లో 400 మంది అధికారులకు పదోన్నతులు కల్పించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ ఎండి జి. లక్ష్మీష తెలిపారు. ప్రత్యేక కార్యదర్శిగా అజయ్ జైన్ బాధ్యతలు తీసుకున్న తరువాత ఈ పదోన్నతులు కల్పించారన్నారు. నవరత్నాలు - పేదలందరికీ ఇళ్ళు పథకం లో భాగంగా ఇప్పటికే 5 లక్షల ఇళ్ళ నిర్మాణం పూర్తి చేశామని, సంక్రాంతి పండుగ లోగా మరో 5 లక్షల ఇళ్ళను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

180 మంది అసిస్టెంట్ ఇంజనీర్లను (ఏఈ) డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లుగా (డీఈఈ), 26 మంది డీఈఈలను ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఈఈ)లుగా, 10 మంది ఈఈలను ఎస్ఈలుగా ఇలా హౌసింగ్ శాఖలో పనిచేస్తున్న 400 మందికి ఉన్నత పదవిలో పదోన్నతులు కల్పించామనాని లక్షిష తెలిపారు. ఉద్యోగుల హెల్త్ కవరేజ్‌ను రూ 2 లక్షల నుండి 5 లక్షకు పెంచినట్లు తెలిపారు. ప్రతినెలా మూడవ శుక్రవారం ఉద్యోగులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి పనులలో వారికి కలిగే ఇబ్బందులు, సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి లోగా 5 లక్షల ఇళ్ళ నిర్మాణంలో చురుగ్గా పనిచేసి లక్ష్యాన్ని పూర్తి చేసిన వారికి ప్రభుత్వం తరపున మెరిట్ సర్టిఫికెట్‌తో సత్కరించనున్నట్లు ప్రకటించారు.

ఆలయాలకు మంచి రోజులు!

- కదిలిన పీఠాలు..
- ఫలిస్తున్న మంత్రి కొట్టు వ్యూహం
- భక్తుల సేవలపై అధికారుల దృష్టి
- గతంతో పోలిస్తే నిర్వహణపై సంతృప్తి

అమరావతి, ఆంధ్రప్రభ: సొమ్ములు కొట్టి ఫోకల్ సీట్లు పొందడం..ఏళ్ల తరబడి అంటిపెట్టుకొని అందినకాడికి దండుకోవడం..ఫలితం ఏసీబీ దాడులు..విజిలెన్స్ విచారణలతో ఆలయాల ప్రతిష్ట మసకబారడం. భక్తులను విస్మరించి సొంత లాభం కోసం ఆలయాల్లోని క్షేత్రస్థాయి అధికారులు, ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండటంపై ఏళ్ల తరబడి అనేక విమర్శలున్నాయి. అడుగడుగునా అవినీతితో ఆలయాలకు వచ్చేందుకే భక్తులు ఇష్టపడని పరిస్థితులు. భక్తుల రాక తగ్గి ఆదాయం అంతంత మాత్రంగా మారడంతో ఉన్న ఆస్తులను కరిగించి ఆలయాలను నిర్వహించాల్సిన పరిస్థితులు అనేకం. దశాబ్దాలుగా ఆలయాల్లో తిష్ట వేసిన ఆనవాయితీకి దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చెక్ పెట్టారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో మూడు నెలలకోసారి రొటేషన్ విధానంలో సీట్లు మార్చాలంటూ ఆదేశాలు జారీ చేశారు. కొత్త విధానంలో అవినీతి పూర్తిగా తగ్గకున్నా..గతంతో పోల్చితే పరిస్థితులు మెరుగైనట్లు భక్తులు చెపుతున్నారు. అధికారులు తీసుకుంటున్న పారదర్శక విధానాలతో ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. ఆదాయం కూడా భారీగానే సమకూరుతున్నట్లు ఆలయాల హుండీల లెక్కింపుల్లో స్పష్టమవుతోంది.

ప్రధాన ఆలయాల్లో తీరిది..

రాష్ట్రంలోని శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, అన్నవరం శ్రీసత్యనారాయణ స్వామి వారి దేవస్థానం, సింహాచలం శ్రీ వరహా లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, శ్రీశైలం మహా పుణ్యక్షేత్రం, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం, శ్రీకాళహస్తిలోని శ్రీకాళ హస్తీశ్వరస్వామి వారి ఆలయం సహా వందకు పైగా మేజర్‌ఆలయాలు ఉన్నాయి. ఆర్జేసీ కేడర్ నుంచి గ్రేడ్-1 ఈవో వరకు ఉన్న పలు ఆలయాల్లో అధికారులు, ఉద్యోగులు ఏళ్ల తరబడి ఒకే సీటును అంటిపెట్టుకొని విధులు నిర్వహిస్తుంటారు. ఆయా ఆలయాలకు కార్యనిర్వహణాధికారులు మారతారే తప్ప వీరు మాత్రం సీటు కదిలేందుకు ఇష్టపడరు. పైగా కదలించేందుకు అధికారులు చేసే ప్రయత్నాలను అధికార, రాజకీయ పలుకుబడి ఉపయోగించి అడ్డుకోవడం వీరికి వెన్నతోపెట్టిన విద్య. తద్వారా ఆలయాలకు వచ్చే భక్తులను విస్మరించి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతూ సొంత ఆస్తులు పోగేసుకుంటున్నారు. ఆలయాల ఆస్తులు ఏటా తరిగిపోతే..అదే స్థాయిలో వీరి ఆస్తులు పెరుగడం ఇక్కడి అవినీతికి నిదర్శనంగా చెప్పొచ్చు.

ఏళ్ల తరబడి తరుచూ ఏసీబీ దాడులు, విజిలెన్స్ విచారణలతో దేవదాయశాఖ ప్రతిష్ట మసకబారేది. ఏసీబీ దాడుల్లో అధికారుల స్థాయిని బట్టి రూ.తీసుకుంటూ పట్టుబడే వారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులు చెప్పనవసరం లేదు. గుమస్తా స్థాయి అధికారి ఆస్తులు కూడా రూ.కోట్లలో ఉండేదంటే దేవదాయశాఖ పరిస్థితి ఏంటనేది స్పష్టమవుతోంది. ఇక విజిలెన్స్ విచారణలైతే లెక్కేలేదు. తరుచూ విచారణ చేసి ప్రభుత్వం ద్వారా అవకతవకలపై నివేదిక ఇవ్వడం..పలుకుబడితో చర్యలు లేకుండా ఆపుకోవడం ఇక్కడ సర్వసాధారణమే. అసలు ఆడిట్ అభ్యంతరాలను తోసిరాజంటూ పలు ఆలయాల్లో పాలన సాగుతుందంటే నిర్వహణ తీరుతెన్నులు అధ్వాన్న స్థితిని తెలుపుతోంది.

కీలక స్థానాల్లో తిష్ట..

ప్రధాన ఆలయాల్లో కీలక స్థానాలకు పెద్ద ఎత్తున డిమాండ్ ఉంటుంది. లడ్డూ ప్రసాద కౌంటర్లు, అన్నదానం, చీరల వేలం, కేశఖండన శాల, ఇంజనీరింగ్ వంటి పలు విభాగాల్లో విధుల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యత చూపుతారు. ఎక్కడ ఆదాయం వస్తే ఆ స్థానాల్లో చేరేందుకు ఎంత ముడుపులు ఇచ్చేందుకైనా వెనుకాడరు. తొలుత అధికారుల ప్రసన్నంతో కోరుకున్న సీట్లు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తారు. అక్కడ సీటు ఖరారు కాకుంటే..రాజకీయ, ఆర్థిక పలుకుబడి ఉపయోగించి సాధిస్తారు. ఆ తర్వాత పెట్టిన పెట్టుబడితో పాటు పెద్ద ఎత్తున ఆదాయం కొల్లగొట్టేందుకు తొలి రోజు నుంచే దృష్టిసారించడం పరిపాటి.

సీటు మార్పిడి వ్యూహం..

ఆలయాల్లో అవినీతి, మసకబారుతున్న ప్రతిష్టపై బాధ్యతలు చేపట్టిన వెంటనే ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ప్రత్యేకంగా దృష్టిసారించారు. దశాబ్దాలుగా సాగుతున్న ఈ తరహా వ్యవహారాలకు ఎక్కడో ఒకచోట చెక్ పెట్టాలనే స్థిర నిశ్చయానికి వచ్చిన ఆయన పలుమార్లు ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ క్రమంలోనే ప్రధాన ఆలయాల్లో సీట్ల మార్పిడిపై నిర్ణయం తీసుకున్నారు. ఆలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులను ప్రతి మూడు నెలలకు ఒకసారి రొటేషన్ విధానంలో మార్పితే ఈ తరహా విమర్శలకు ఆస్కారం ఉండదనే ఉప ముఖ్యమంత్రి ఆలోచన. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆదేశాల నేపథ్యంలో ఆ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన కమిషనర్ ఎస్.సత్యనారాయణ ఎప్పటికప్పుడు అమలు తీరును పర్యవేక్షిస్తున్నారు. ఎక్కడైనా చిన్నపాటి లోటుపాట్లుంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకొచ్చి సరి చేస్తున్నారు. గతంతో పోల్చితే ఆలయ సేవల్లో పారదర్శకత పెరగడంతో పాటు అవినీతికి కొంతమేర అడ్డుకట్ట పడిందని చెప్పొచ్చు.

రేపు గోధుమలు, బియ్యంకు ఎఫ్‌సీఐ ఈ-వేలం

అమరావతి, ఆంధ్రప్రభ:ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విజయవాడలోని ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 15న 2,700 మెట్రిక్ టన్నుల గోధుమలు, 9 వేల మెట్రిక్ టన్నుల బియ్యానికి ఈ-వేలం నిర్వహించనున్నట్లు జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ జోషి తెలిపారు. ఎఫ్‌సీఐ సౌత్‌జోన్‌లోని తన ప్రాంతీయ కార్యాలయాల ద్వారా బహిరంగ మార్కెట్‌లో ధరలను స్థిరీకరించడానికి భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ నిర్ణయించిన సబ్సిడీ ధరలకు గోధుమలు, బియ్యం ను ఈ-వేలం ద్వారా అందిస్తోందన్నారు. గోధుమ ఉత్పత్తుల యొక్క ప్రాసెసర్లు. పిండి మిల్లర్లు మాత్రమే ఇందులో పాల్గొనేందుకు అర్హులన్నారు. కనీసం 10 మెట్రిక్ టన్నుల నుంచి గరిష్టంగా 100 మెట్రిక్ టన్నులకు బిడ్ వేయాల్సి ఉంటుందన్నారు. బియ్యానికి సంబంధించిన వేలంలో, వ్యాపారులు కూడా పాల్గొనవచ్చన్నారు. బియ్యం విషయంలో కనిష్టంగా 10 మెట్రిక్ టన్నులు, గరిష్టంగా 1000 మెట్రిక్ టన్నులకు బిడ్ వేయాల్సి ఉంటుందన్నారు.

ఇందులో పాల్గొనదల్చిన బిడ్డర్లు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఎఫ్.ఎస్.ఎస్.ఎ.ఐ లైసెన్స్, జి.ఎస్.టి. ట్రేడ్ టాక్స్ రిజిస్ట్రేషన్, పాన్ కలిగి ఉండాలన్నారు. ఈ-వేలానికి సంబంధించి భారత ప్రభుత్వ డబ్ల్యు.ఎస్.పి. పోర్టల్లో ప్రస్తుత గోధుమల స్టాక్ హోల్డింగ్స్ ప్రకటించాలన్నారు. ఓపెన్ మార్కెట్ సేల్ స్కీమ్-డొమెస్టిక్ ద్వారా ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుండి బిడ్డర్ కొనుగోలు చేసిన గోధుమలను తప్పనిసరిగా గోధుమ ఉత్పత్తులుగా ప్రాసెస్ చేయాలన్నారు. లిఫ్టింగ్ చివరి తేదీ నుండి 30 రోజులలోపు విక్రయానికి మార్కెట్‌లోనికి విడుదల చేయాల్సిందిగా సూచించారు. ప్రాసెసింగ్ మరియు బహిరంగ మార్కెట్‌లో విడుదల చేయడానికి సంబంధించిన పత్రాలను ఎఫ్‌సీఐకు సమర్పించాల్సిందిగా జోషి పేర్కొన్నారు.

నేటి నుంచి బాలల హక్కుల వారోత్సవాలు

పోస్టర్ ఆవిష్కరించిన హోం మంత్రి

అమరావతి, ఆంధ్రప్రభ:రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఆధ్వర్యాన ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు బాలల హక్కుల వారోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాలల హక్కులను పరిరక్షించాలనే ఉద్దేశంతో అమ్మ ఒడి, నాడు నేడు, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, కళ్యాణమస్తు, ఇంగ్లీష్ మీడియం, డిజిటల్ క్లాసులు వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్యేకంగా బాలల కొరకు మాత్రమే అమలు చేస్తున్నారని తెలిపారు. వివిధ సంక్షేమ కార్యక్రమాలు బాల బాలికలు అందరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు అభ్యసించి తద్వారా జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నవంబర్ 14 నుండి 20 వరకు రాష్ట్రవ్యాప్తంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు సాధిద్దాం, బాలల హక్కులను పరిరక్షిద్దాం అనే నినాదంతో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఏపీ ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీం అహ్మద్ పదవీకాలం పొడిగింపు

అమరావతి,ఆంధ్రప్రభ: ఆంధ్రప్రదేశ్‌ఉర్దూ అకాడమి ఛైర్మన్ హిరియల్ నదీం అహమ్మద్ పదవి కాలాన్ని ప్రభుత్వం పొడిగించింది. నదీం అహ్మద్‌ను రెండేళ్ల కాలానికి 2021 జూలై 28న ప్రభుత్వం ఉర్దూ అకాడమీ ఛైర్మన్‌గా నియమించింది. ఆయన పదవీ కాలం ఈ ఏడాది జూలైతో ముగిసింది. అప్పటి నుంచి ఆ పదవీ ఖాళీగానే ఉంది. ఈ క్రమంలో తిరిగి నదీం అహ్మద్ పదవీ కాలాన్ని తదుపరి ఉత్తర్వులు జారీ చేసే వరకు ముగిసిన తేదీ నుంచి పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటి వ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యదర్శి ఏ ఎం డి ఇంతియాజ్ అహమ్మద్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించండి

అమరావతి, ఆంధ్రప్రభ: ఆరోగ్య శ్రీ పథకానికి సంబంధించిన రూ.1,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబుకు ప్రైవేటు ఆసుపత్రుల అసోసియేషన్ సోమవారం లేఖ రాసింది. ఆరు నెలలుగా పేరుకుపోయిన వెయ్యికోట్ల బకాయిల్ని వెంటనే చెల్లించాలని కోరింది. లేని పక్షంలో ఈనెల 27వ తేదీ నుంచి ఆరోగ్య శ్రీ సేవల్ని అమలు చేయలేమని లేఖలో స్పష్టం చేశారు. బకాయిలు పేరుకుపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ పేర్కొంది. నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఆరోగ్య శ్రీ కింద అందించే 3,200 చికిత్సల ప్యాకేజీ ధరల్ని పెంపుదల చేయాల్సిందిగా అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

జూపూడి బహిరంగ క్షమాపణ చెప్పాలి

బ్రాహ్మణ చైతన్య వేదిక డిమాండ్

అమరావతి, ఆంధ్రప్రభ:మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ తక్షణమే బహిరంగంగా బ్రాహ్మణ సమాజానికి క్షమాపణలు చెప్పాలని బ్రాహ్మణ చైతన్యవేదిక డిమాండ్ చేసింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సాధికారతయాత్ర బహిరంగ సందర్భంగా జూపూడి చేసిన వ్యాఖ్యలు బ్రాహ్మణ సమాజాన్ని కించపరిచేవిలా ఉన్నాయని ఏదో వ్యక్తిగత వీడియో క్లిప్‌తో మమ అనిపిస్తే సహించేదిలేదని హెచ్చరించింది. బహిరంగ క్షమాపణ చెప్పకపోతే బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ స్పష్టం చేశారు. ఇప్పటికీ బ్రాహ్మణ కులం సమాజంలో బలహీన కులమేనని, బలహీన వర్గమేనని, బలహీనులపై దాడి చేయడమే మీ అంబేద్కరిజమా అని శ్రీధర్ ప్రశ్నించారు. జూపూడి వ్యాఖ్యలపై తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో బ్రాహ్మణ సమాజం తగు రీతిలో బుద్ది చెప్తామని శ్రీధర్ హెచ్చరించారు. దళిత యువకునికి శిరోముండనం, డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా వేధించి అంతమొందించిన సందర్భాలు.. ఎమ్మెల్సీ అనంతబాబు కారు డ్రైవర్, దళితుడు సుబ్రహ్మణ్యం హత్యకేసులపై స్పందించని జూపూడి సొంత సోదరి కుటుంబానికి న్యాయం చేయలేని పరిస్థితుల్లో ఉన్నారనేది గ్రహించాలన్నారు. జూపూడి వ్యాఖ్యలపై సీఎం జగన్ స్పందించాలని డిమాండ్ చేశారు.

అపార్ట్‌మెంట్‌లో అగ్నిప్రమాదం

9 మంది దుర్మరణం

- హైదరాబాద్ నాంపల్లిలో ఘోర దుర్ఘటన
- మృతుల్లో ఆరేళ్ల బాలిక, ఐదుగురు మహిళలు
- ఆరుగురూ ఒకే కుటుంబ సభ్యులు
- 21 మందిని రక్షించిన అగ్నిమాపక సిబ్బంది
- కెమికల్ గోదాములో పేలుడుతో మంటలు
- పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడి
- మృతుల కుటుంబాలకు రూ.ఐదేసి లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటన

హైదరాబాద్, ఆంధ్రప్రభ: హైదరాబాద్ నాంపల్లిలో సోమవారం ఉదయం ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో 9మంది మృతి చెందారు. ఈ ప్రమాదం బజార్‌ఘాట్‌లోని నాలుగంతస్తుల భవనంలో ఉదయం 9.30 గంటల సమయంలో జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం, గత పదేళ్ల నుంచి కొనసాగుతున్న ఈ గోదాములో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. దీంతో దట్టమైన పొగలు కమ్ముకున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో సంభవించిన ఈ సంఘటనతో మంటలు క్షణాల్లోనే నాలుగంతస్తులకు చేరుకున్నాయి. దీంతో అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న కుటుంబాలు హాహాకారాలు పెట్టారు. పెద్ద ఎత్తున కేకలు వినిపిస్తుండటంతో స్థానికులు అప్రమత్తమయ్యారు. పొగలు కమ్ముకున్న ఘటన గుర్తించిన స్థానిక యువకులు మంటల్లో చిక్కుకున్న అపార్ట్‌మెంట్ వాసులను రక్షించడానికి ప్రయత్నం చేశారు. మరోవైపు పోలీసులకు, అధికారులకు స్థానికులు సమాచారమిచ్చారు. హుటాహుటీనా సంఘటనా స్థలానికి చేరుకుని రంగంలోకి దిగిన అగ్నిమాపక దళాలు, ఎన్డీఆర్ఎఫ్, జీహెచ్ఎంసీ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ఏడు ఫైరింజన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలనార్పుతూ భవనంలో ఇరుక్కున్న బాధితులను రక్షించే చర్యలు చేపట్టారు. దాదాపు మూడు గంటలకు పైగా శ్రమించి చిన్నారితో సహా 21మంది ప్రాణాలు కాపాడారు. ఈ దుర్ఘటనలో మృతి చెందిన 9 మందిలో ఆరేళ్ల బాలికతో సహా ఐదుగురు మహిళలు ఉన్నారు. మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. ముహమ్మద్ ఆజం (58), రెహానా సుల్తానా (50), ఫాయిజా సమీనా (26), తహూరా ఫర్హీన్ (35), మన్నా తూబా (6), తరూబా (13), ముహమ్మద్ జాకీర్ హుస్సేన్ (66), ముహమ్మద్ హసీబుర్ రహ్మాన్ (32), నిఖత్ సుల్తానా (55)లు, కాగా ముహమ్మద్ ఆజం, ముహమ్మద్ హసీబుర్ రహ్మాన్, రెహానా సుల్తానా, తహూరా ఫర్హీన్, మన్నా తూబా, తరూబాలు ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనలో చిక్కుకున్న 21 మందిని అగ్నిమాపక దళాలు రెస్క్యూ చేసి, అపస్మారక స్థితిలోకి చేరుకున్న అగ్నిప్రమాద పీడితుల్ని చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. కాలిన మంటలతో పాటు దట్టమైన పొగ వల్ల క్షణాల్లో ఊపిరాడక మరణించినట్లు పోలీసులు వివరించారు. మొదటి, రెండంతస్తుల్లోనే మరణాలు సంభవించాయని తెలిపారు. మూడు, నాలుగంతస్తుల్లో గాయాలు సంభవించాయి. ఇదిలా ఉండగా 4వ అంతస్తులో నివసిస్తున్న ఓ కుటుంబం మక్కా యాత్రలో ఉన్నందున అదృష్టవశాత్తున ప్రమాదం నుంచి తప్పుకున్నట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి గురైన సెల్లార్‌లో 100 పైగా రసాయనాలతో కూడిన డ్రమ్ములను గమనించినట్లు పోలీసులు తెలిపారు. ఈ భవనంలో ప్రమాదకర రసాయనాలున్నట్లు ఎలాంటి ఫిర్యాదులు లేవని పోలీసులు ప్రకటించినప్పటికీ, గత సంవత్సరం పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలను ఆరా తీస్తున్నట్లు ఎన్డీఆర్ఎఫ్ అధికారులు తెలిపారు. ఈ సంఘటన అనంతరం ప్రమాద స్థలానికి చేరుకున్న మంత్రి కేటీఆర్ మృతుల కుటుంబానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు.

పరారీలో రమేష్ జైస్వాల్

బజార్‌ఘాట్‌లో జనావాసాల మధ్య రసాయనాల నిల్వలకు పాల్పడిన రమేష్ జైస్వాల్ పరారీలో ఉన్నట్లు నాంపల్లి పోలీసులు తెలిపారు. గత కొన్నేళ్లుగా స్థానికంగా కెమికల్ వ్యాపారం చేస్తున్న జైస్వాల్‌కు నగరంలో పలు చోట్లా మరిన్ని రసాయన పదార్థాల వ్యాపారం ఉందని తెలుస్తుంది.

వరుస హత్యలతో... ఉలిక్కిపడ్డ కడప

- వన్‌టౌన్, చిన్న చౌక్ పరిధిలో ఇద్దరు దారుణ హత్య

కడప క్రైమ్ , ప్రభ న్యూస్ : కడప నగరంలో వేర్వేరు ప్రాంతాల్లో రెండు హత్యలు జరిగాయి. దీంతో ఒకసారిగా కడప నగరవాసులు ఉలిక్కిపడ్డారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో న్యూ కలెక్టరేట్ సమీపంలోని ఎల్ఐసి క్వార్టర్స్ సముదాయంలో ఆదివారం భవానీశంకర్ అనే వ్యక్తి దారుణ హత్యకు గురికాగా మరో ఘటనలో చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గురుకుల్ విద్యాపీఠ్ సమీపంలో ఆదివారం రాత్రి డబ్బులు బాకీ విషయంలో తలెత్తిన వివాదంతో చిన్న చౌక్ ప్రాంతానికి చెందిన కిరణ్ అనే యువకుడిని మహేష్ అనే వ్యక్తి కత్తితో పొడిచి దారుణంగా హత్య చేశాడు. ఈ ఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే... చిన్నచౌక్ ప్రాంతానికి చెందిన కిరణ్ వద్ద నుంచి సాయిపేటకు చెందిన మహేష్ 50 వేల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు ఈ బాకీ విషయమై ఆదివారం రాత్రి ఇద్దరి మధ్య గొడవ చెలరేగి డబ్బులు ఇచ్చిన కిరణ్ పై మహేష్ కత్తితో దాడి చేసి పొట్టలో పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ కిరణ్‌ను మహేష్ తన కారులో కడప నగరంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి వైద్యం అందించినట్లు సమాచారం. అయితే అప్పటికే కిరణ్ మరణించడంతో సోమవారం తెల్లవారుజామున శవంతో పాటు కారులో చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయాడు. పోలీసులు మృతదేహాన్ని రిమ్స్ హాస్పిటల్ కు తరలించి ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారిస్తున్నారు. మరో ఘటనలో ఆదివారం పట్టపగలే ఎల్ఐసి క్వార్టర్స్ లో ఉన్న భవానీ శంకర్‌ను మల్లికార్జున అనే వ్యక్తి కొడవలితో దాడి చేసి విచక్షణ రహితంగా నరకడంతో తీవ్ర రక్తస్రావమైన భవానీశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు.. భవానీ శంకర్, మల్లికార్జున ఇద్దరూ ఎల్ఐసీలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. కాగా ఈ హత్యకు వివాహేతర సంబంధమే కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

ఇసుక టెండర్లలో మరో పెద్ద కుంభకోణం



అమరావతి, ఆంధ్రప్రభ:కలకత్తా నుంచి రహస్యంగా నడిపిన ఇసుక టెండర్ల విధానం లో మరో పెద్ద కుంభకోణం జరిగిందని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్ బాబు ఆరోపించారు. రాష్ట్రంలో జరుగు తున్న ఇసుక కుంభకోణంలో సీఎం వైఎస్ జగన్ వాటా రూ.50 వేల కోట్లయితే, మైన్స్ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి వాటా ఎంత అని ప్రశ్నించారు. సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయం లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దొంగ వే బిల్లులతో రాష్ట్ర సంపదను కొల్లగొడుతు న్నారనే ఆధారాలున్నాయని, భవన నిర్మాణ కార్మికుల పొట్టగొట్టి మరీ వేల కోట్లు ఇసుక ద్వారా దోచుకున్నారని అన్నారు. ఇసుక కుంభకోణం డబ్బుతోనే వచ్చే ఎన్నికలకు వెళ్లాలని సీఎం జగన్ చూస్తున్నారని అన్నారు. ప్రతీ ఇసుక అక్రమ తవ్వకంలో ప్రధాన వాటాదారు ఏపీఎండీసీ వీసీ, డైరెక్టరుగా ఉన్న వెంకటరామిరెడ్డేనని ఆరోపించారు. డెప్యూటేషన్ మీద రాష్ట్రానికి వచ్చిన ఆయన టీడీపీ ఇచ్చిన ఉచిత ఇసుక విధానంలో అవినీతి అని ఫిర్యాదు చేశారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇసుక అక్రమాల్లో తనకు భవిష్యత్తులో శిక్ష తప్పదనే ముందుగా ఓ ఫిర్యాదు పడేశారని సంచలన ఆరోపణలు చేశారు. గుండె ఆపరేషన్ వంకతో ఇంటినే కార్యాలయంలా మార్చుకున్న వెంకటరామిరెడ్డి, రాష్ట్ర సంపదను కొల్లగొడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇసుక అక్రమాలు, బిల్లుల చెల్లింపులపై తమ ప్రశ్నలకు సమాధానం చెప్పేధైర్యం లేకతప్పించుకు తిరుగుతున్నారని మండిపడ్డారు. గంగా, కావేరి నదులు ఎక్కడ పుట్టాయో తెలియని వాళ్లు సీఐడీ అధికారులుగా ఉండి, తప్పుడు ఫిర్యాదులపై కేసులు కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని నక్కా ఆనంద్ బాబు ఎద్దేవా చేశారు.

జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల జీవో నిబంధనలు మార్చాలి

సీఎంకు సీపీఎం లేఖ

అమరావతి, ఆంధ్రప్రభ:జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని, అయితే ఇందుకు సంబంధించిన జీఓలో కొన్ని అంశాలు ప్రభుత్వ ఉద్దేశాన్ని నెరవేర్చే విధంగాలేవని సీపీఎం పార్టీ పేర్కొంది. జర్నలిస్టులు 40 శాతం షేర్ ఇవ్వాలన్న నిబంధన సరికాదని, స్థలం కోసమే లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సి వస్తున్నందున జీఓలోని పలు అంశాలు సవరించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ముఖ్యమంత్రి జగన్‌కు లేఖ రాశారు. ప్రభుత్వమే గతంలో ఇచ్చినట్లు ఉచితంగా (నామినల్ రేట్‌కి) ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. అలాగే ఇచ్చిన నిబంధనల్లో పేర్కొన్న అంశాల్లో జర్నలిస్టు భార్యకుగానీ, జర్నలిస్టుకుగానీ ఇల్లు ఉంటే ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే ఇంటి స్థలానికి అర్హులు కాదని పేర్కొన్నారు.

చంద్రబాబు కోసం సుదర్శన యాగం

యాగం నిర్వహించిన టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు



అమరావతి, ఆంధ్రప్రభ:టీడీపీ అధినేత చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కావడంతో పాటు ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తూ ఆ పార్టీ నేత, గన్నవరం నియోజకవర్గ ఇంఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు సుదర్శన యాగాన్ని నిర్వహించారు. మూడ్రోజుల పాటు ఈ యాగం సాగింది. విజయవాడ సమీపంలోని కానూరులో మూడ్రోజులు మూడు రకాల యాగాలను నిర్వహించారు. చండీహోమం, రాజశ్యామల, సుదర్శన లక్ష్మీ నరసింహ యాగాలను నేపాల్‌కు చెందిన రుత్వికులు, వేద పండితులు నిర్వహించారు. ఈ యాగంలో టీడీపీ - జనసేన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. త్వరలోనే 'యాగం చేసిన రక్షను చంద్రబాబుకు కట్టనున్నట్లు వేద పండితులు తెలిపారు.